# ఆపత్సమయ నిర్వహణ.. పాత ప్రశ్నల విశ్లేషణ

**డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (విపత్తు/ఆపత్సమయ నిర్వహణ).. ప్రస్తుతం గ్రూప్-1, 2 మొదలు ఏపీపీఎస్సీ నిర్వహించే ప్రతి పరీక్షకు పోటీ పడుతున్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్న అంశం. కారణం.. జనరల్ స్టడీస్ సిలబస్‌లో కొత్తగా ఈ అంశాన్ని చేర్చడమే. ఈ ప్రశ్నలు ఎలా అడుగుతారు? ఏ స్థాయిలో ఉంటాయి? ఎలా ప్రిపరేషన్ సాగించాలి? వంటి పలు సందేహాలు వారి మదిలో మెదులుతున్నాయి. ఈ నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను సిలబస్‌లో పేర్కొన్నాక ఏపీపీఎస్సీ నిర్వహించిన పరీక్షల్లో ఆ అంశం నుంచి అడిగిన ప్రశ్నల తీరుతెన్నులపై విశ్లేషణ..**

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను సిలబస్‌లో చేర్చాక ఏపీపీఎస్సీ.. అసిస్టెంట్ డైరెక్టర్ (ఫోరెన్సిక్), మ్యూజియం క్యూరేటర్, అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్, సీనియర్ ఎంటమాలజిస్ట్, పోర్ట్ ఆఫీసర్, ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించింది. ఆబ్జెక్టివ్ విధానంలో సాగిన ఈ పరీక్షల మొదటి పేపర్ (జీఎస్)లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రశ్నలు అడిగారు. వీటన్నిటి ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నుంచి సగటున 8 ప్రశ్నలు అడిగారు. ఆ ప్రశ్నలు తీరు ప్రధానంగా ఇలా ఉంది..

1. విపత్తుల వల్ల సంభవించే ఫలితాలేంటి?
2. ప్రపంచ విపత్తు విస్తరణలో భూకంపాలు, సునామీలు, కొండచరియలు విరిగిపడటంల వాటా ఎంత?
3. 'సునామీ' పదం ఏ భాషకు చెందింది?
4. అమెచ్యూర్ రేడియోకు మరో పేరేంటి?
5. వైపరీత్యాల నిర్వహణలో ప్రధాన అంశాలు ఏంటి?
6. సహజ వైపరీత్యాలు ఏంటి?
7. అంతర్జాతీయ సునామీ సమాచార కేంద్రం ఎక్కడ ఉంది?
8. భూకంపాల వల్ల సంభవించే ప్రతికూల ఫలితాలేంటి?
9. సునామీ తరంగాల ఆవిర్భావానికి కారణమేంటి?
10. భారత భూభాగంలో ఎంత శాతం ప్రాంతంలో వరద ప్రమాదముంది?
11. వరద ప్రమాద హెచ్చరికలను జారీ చేసేదెవరు?
12 యూఎన్‌డీపీ (UNDP) సహకారంతో ఏ రాష్ట్రం 'డిజాస్టర్ మేనేజ్‌మెంట్' కార్యక్రమాన్ని అమలు చేస్తోంది?
13. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థను ఎక్కడ నెలకొల్పారు?
14. జాతీయ పౌర రక్షణ కళాశాలను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

15. ప్రథమ చికిత్స ప్రథమ లక్ష్యం ఏంటి?

16. ఏదైనా ఒక ముఖ్య వైపరీత్య ఘటన ఎప్పుడు, ఏ ప్రదేశంలో సంభవించింది?

ఈ ప్రశ్నలు ఎక్కువ శాతం అభ్యర్థుల ప్రాథమిక పరిజ్ఞానాన్ని పరీక్షించేవిగానే ఉన్నాయి. అయితే ఇకపై పరీక్షల్లో కూడా ప్రశ్నలు ఇలానే ఉంటాయని భావించడానికి వీలు లేదు. ముఖ్యంగా గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షలు అత్యున్నత స్థాయి పరీక్షలు. కాబట్టి వాటిలో సహజంగానే ప్రశ్నల స్థాయి ఎక్కువగానే ఉంటుందని భావించాలి. అంటే అభ్యర్థులు వైపరీత్యాలు, కారణాలు, ప్రభావం, వైపరీత్య నిర్వహణ వ్యూహం తదితర అంశాలపై లోతుగా అధ్యయనం చేసి.. విశ్లేషణాత్మక ప్రశ్నలకు సమాధానాలను గుర్తించే విధంగా ప్రిపరేషన్ ప్రణాళికను ఇప్పటి నుంచే రూపొందించుకోవాలి.

## విపత్తు నిర్వహణ గైడెన్స్:

ప్రత్యేక భౌమ్య – శీతోష్ణస్థితి ఉనికి పరిస్థితుల కారణాల వల్ల భారతదేశం అనేక రకాల ప్రకృతి వైపరీత్యాల ముప్పును ఎదుర్కొంటోంది. భారత భూభాగంలో సుమారు 60 శాతం ప్రాంతం పలు స్థాయిల్లో భూకంపాలకు గురవుతుంది. సుమారు 8 శాతం ప్రాంతం వరద ముప్పునకు, 68 శాతం ప్రాంతం దుర్భిక్షానికి గురవుతున్నాయి. గత రెండు దశాబ్దాల్లో భారతదేశంలో ప్రతి సంవత్సరం సగటున 30 మిలియన్ల ప్రజలు ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రత్యక్షంగా ఇబ్బందులకు గురవడమే కాకుండా 4334 మానవ మరణాలు కూడా సంభవిస్తున్నాయి. అంతర్జాతీయంగా కూడా మానవ సమాజం సామాజికంగా, ఆర్థికంగా, శాస్త్ర–సాంకేతిక విజ్ఞానాల పరంగా ఎంత అభివృద్ధి సాధించినప్పటికీ వైపరీత్యాల వల్ల ఆస్తి, ప్రాణ నష్టాల స్థాయి, రేటు గత శతాబ్ద కాలంలో పెరగడం గమనార్హం.

ఈ నేపథ్యంలో ఐక్యరాజ్య సమితి 1990–2000 దశాబ్దాన్ని ప్రకృతి వైపరీత్యాల నిర్వహణ దశాబ్దంగా ప్రకటించింది. 1977 దివిసీమ (ఆంధ్రప్రదేశ్) తుఫాను, 1999 ఒడిశా సూపర్ సైక్లోన్, 2001 భుజ్ (గుజరాత్) భూకంపం, 2003/2005 జాతీయ స్థాయి దుర్భిక్షం, ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా–తుంగభద్ర బేసిన్‌లో సంభవించిన వరదలు, అంతర్జాతీయంగా యూఎస్ఏలోని ఫ్లోరిడా రాష్ట్రంలో సంభవించిన కత్రినా తుఫాను బీభత్సం తదితర వైపరీత్య ఘటనలు వైపరీత్యాల నిర్వహణలో మానవ సమాజాలు, వ్యవస్థల డొల్లతనాన్ని బయల్పరుస్తున్నాయి. వైపరీత్యాల సందర్భంగా కోలుకోలేని స్థాయిలో నష్టపోతున్న వారు తృతీయ ప్రపంచ దేశాల్లోని పేదలు, బలహీన వర్గాలు, అణగారిన వర్గాల ప్రజలే. వైపరీత్యాలు సమాజ ఆర్థికాభివృద్ధి ప్రక్రియను ఆటంకపరుస్తాయి. ఈ కారణాల వల్ల భారతదేశంలో 1990ల నుంచి వైపరీత్యాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారు. 1990లకు ముందు వైపరీత్యాల నిర్వహణ ప్రధానంగా రక్షణ, పునరావాస చర్యలపై దృష్టి కేంద్రీకరించింది. 1990ల నుంచి వైపరీత్య నిర్వహణ, జాతీయ విధానంలో గుణాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. నివారణ, ప్రభావ నియంత్రణ, బహుళ వ్యవస్థల సమన్వయం, సంసిద్ధత, మానవ వనరుల అభివృద్ధి ప్రస్తుతం వైపరీత్య నిర్వహణలోని

ప్రధాన అంశాలు. భుజ్ భూకంపం తర్వాత వైపరీత్య నిర్వహణ యంత్రాంగాన్ని సమీక్షించారు. నిర్వహణ యంత్రాంగ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి వైపరీత్య నిర్వహణ అంశాన్ని వ్యవసాయ మంత్రిత్వ శాఖ నుంచి హోం మంత్రిత్వ శాఖకు బదిలీ చేశారు. దుర్భిక్షం, అంటు వ్యాధులు ఇతర కొన్ని ప్రత్యేక అత్యయిక పరిస్థితులను మాత్రమే సంబంధిత మంత్రిత్వ శాఖల పరిధిలోనే కొనసాగించారు.

## వైపరీత్య నిర్వహణ సంస్థలు:

జాతీయ స్థాయిలో వైపరీత్య నిర్వహణ సంస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్రాల్లో కూడా వైపరీత్య నిర్వహణ సంస్థలను, ప్రభుత్వ శాఖలను ఏర్పాటు చేశారు. వైపరీత్యాల ముప్పును, ప్రభావిత ప్రాంతాలను నియంత్రించడానికి ప్రత్యేక పథకాలను సంబంధిత ప్రాంతాల్లో అమలు చేస్తున్నారు.

ఉదాహరణకు: వరద నియంత్రణ ప్రాజెక్టులు (Flood Control Projects), నేషనల్ ఎర్త్‌క్వేక్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్ట్, యాక్సలరేటెడ్ అర్బన్ ఎర్త్‌క్వేక్ వల్నరబిలిటీ రిడక్షన్ ప్రోగ్రాం, నేషనల్ సైక్లోన్ మిటిగేషన్ ప్రాజెక్ట్, యూఎన్‌డీపీ, యూఎస్ఏఐడీ, ఈయూల సహాయంతో బహుళ వైపరీత్యాల ముప్పును ఎదుర్కొంటున్న 17 రాష్ట్రాల్లోని 169 జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాంను అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద పంచాయతీ రాజ్ సంస్థల సహకారంతో గ్రామ, బ్లాక్ స్థాయిల్లో వైపరీత్య నిర్వహణ ప్రణాళికను రూపొందించారు. వైపరీత్యాల నిర్వహణలో 'సంసిద్ధత' కీలకాంశం. కేంద్ర ప్రభుత్వం 144 ప్రత్యేక అన్వేషణ, రక్షణ (Search and Rescue) దళాలను ఏర్పరచింది. ఈ దళాలకు ప్రత్యేక శిక్షణనిచ్చి ముప్పు తీవ్రత అధికంగా ఉన్న కీలకమైన ప్రాంతాల్లో వీటిని మోహరిస్తున్నారు. కేంద్ర పారా మిలిటరీ బలగాలకు చెందిన 8 బెటాలియన్లను 'నేషనల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఫోర్స్'గా రూపొందించారు. ప్రాంతీయ స్థాయిలో విపత్తుల సందర్భంగా తక్షణం స్పందించడానికి 14 ప్రాంతీయ ప్రతిస్పందన కేంద్రాలు (RRC) ను ఏర్పాటు చేశారు. సాంకేతిక, చట్ట పరిధుల్లో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారు. నేషనల్ బిల్డింగ్ కోడ్‌ను రూపొందించారు. భూకంప మండలాల విస్తరణను పునస్సమీక్షించారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ యాక్ట్‌లో సవరణలు చేపట్టారు. ల్యాండ్ యూజ్ ప్లానింగ్; జోనింగ్ రెగ్యులేషన్‌లకు చట్టబద్ధత కల్పించారు.

## ఉమ్మడి జాబితాలో:

డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను ఉమ్మడి జాబితాలో చేర్చారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ చట్టాన్ని రూపొందించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో వైపరీత్య నిర్వహణ విధానాన్ని రూపొందించారు. నేషనల్ సెంటర్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌గా అప్‌గ్రేడ్ చేసి రీజనల్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఏషియాగా అభివృద్ధి చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి శిక్షణ సంస్థల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన బోధన శాఖలను ఏర్పాటు చేశారు. పాఠశాల స్థాయిల్లో పాఠ్య ప్రణాళికలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అంశాన్ని చేరుస్తున్నారు.

సమాచారాన్ని అందజేయడానికి వైపరీత్యాల నిర్వహణలో మరో కీలకమైన అంశం. వెబ్ ఆధారిత ఇండియా డిజాస్టర్ రిసోర్స్ నెట్‌వర్క్ (IDRN)ను ప్రారంభించారు. జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్స్ (EOC) లను ఏర్పాటు చేశారు. జాతీయ స్థాయిలో నేషనల్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇస్రో సహకారంతో POLNET ఆధారిత నేషనల్ ఎమర్జెన్సీ కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశారు. NILNET, SPACE NET, ISDN, DOTలను కూడా దీనికి అనుసంధానం చేస్తున్నారు. ఎఐ ఆధారిత డేటాబేస్‌ను (NDDM) ఏర్పాటు చేస్తున్నారు. 'షిల్లాంగ్ డిక్లరేషన్' కింద ఈశాన్య రాష్ట్రాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి ప్రణాళికలతో అనుసంధానం చేస్తున్నారు.

వరల్డ్ డిజాస్టర్ రిపోర్ట్-2001 ప్రకారం 1950-2000 మధ్య కాలంలో ప్రకృతి వైపరీత్యాల నష్టం ప్రపంచ వ్యాప్తంగా 14 రెట్లు పెరిగింది. 1990-2000 సంవత్సరాల మధ్య సగటున ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా 211 మిలియన్ల ప్రజలు ప్రకృతి వైపరీత్యాల బారినపడ్డారు. ఈ సంఖ్య యుద్ధాలు, ఘర్షణలతో పోల్చితే ఏడు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. 2000 సంవత్సరం నాటికి ప్రపంచంలో పర్యావరణ శరణార్థుల సంఖ్య (25 మిలియన్లు) ఇతర శరణార్థులను మించిపోయింది.

2000 సంవత్సరంలో 202 జిల్లాల్లోని 33 వేల గ్రామాలు వరదలు, కొండచరియలు విరిగిపడటం వంటి సమస్యను ఎదుర్కొన్నాయి. 3.5 మిలియన్ హెక్టార్ల పంట నష్టం సంభవించింది.

ఒడిశాలోని 30 జిల్లాల్లో 12 జిల్లాలు సూపర్ సైక్లోన్‌కు గురయ్యాయి. 15 వేల గ్రామాలు ప్రభావితమయ్యాయి. సుమారు పది వేల మంది ప్రజలు మృతి చెందారు.

1999-2001 మధ్య కాలంలో 338 జిల్లాలకు చెందిన 77,138 గ్రామాలు దుర్భిక్షానికి గురయ్యాయి. రూ. 378 కోట్ల పంటనష్టం సంభవించింది.

2001 సంవత్సరంలో అన్ని రకాల ప్రకృతి వైపరీత్యాల వల్ల భారతదేశంలో 79 మిలియన్ల ప్రజలు ప్రభావితమై, రూ. 12 వేల కోట్ల ఆస్తినష్టం సంభవించింది.

### భారతదేశంలో ఇటీవల సంభవించిన తీవ్ర భూకంపాలు

| తేదీ | ఉనికి | రిక్టర్ స్కేల్ తీవ్రత |
|---|---|---|
| ఆగస్టు 21, 1988 | బీహార్-నేపాల్ సరిహద్దు | 6.4 |
| అక్టోబర్ 20, 1991 | ఉత్తర కాశీ(ఉత్తరాఖండ్) | 6.6 |
| సెప్టెంబర్ 30, 1993 | లాతూర్ (మహారాష్ట్ర) | 6.3 |
| మే 22, 1997 | జబల్‌పూర్(మధ్యప్రదేశ్) | 6.0 |
| మార్చి 29, 1999 | చమేలి(ఉత్తరాఖండ్) | 6.9 |
| జనవరి 26, 2001 | భుజ్ (గుజరాత్) | 7.7 |

## వివిధ వైపరీత్యాలు, నోడల్ మంత్రిత్వ శాఖల వివరాలు

| వైపరీత్యం | మంత్రిత్వ శాఖ |
|---|---|
| దుర్భిక్షం | వ్యవసాయ శాఖ |
| వాయు దుర్ఘటనం | పౌర విమానయాన శాఖ |
| రైలు దుర్ఘటనలు | రెల్వే మంత్రిత్వ శాఖ |
| రసాయనిక దుర్ఘటనలు | పర్యావరణ, అటవీ శాఖ |
| జీవ దుర్ఘటనలు | ఆరోగ్య మంత్రిత్వ శాఖ |
| అణు దుర్ఘటనలు | అణుశక్తి శాఖ |
| ఓవరాల్ డిజాస్టర్ | మేనేజ్‌మెంట్ మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ |

## ఏపీపీఎస్సీ అడిగిన గత ప్రశ్నలు

**1. విపత్తు (Disaster) అంటే?**

1) ప్రకృతి (లేదా) మానవ ప్రేరేపిత సంఘటన
2) ప్రాణనష్టం అధికంగా జరిగే సంఘటన
3) జీవనాధారానికి నష్టం వాటిల్లే సంఘటన
4) పైవన్నీ

**2. SIDR అనే తుఫాన్ బంగ్లాదేశ్‌ను ఎప్పుడు తాకింది?**

1) 15 నవంబర్ 2007
2) 15 నవంబర్ 2006
3) 15 నవంబర్ 2008
4) 15 అక్టోబర్ 2009

**3. వరద హెచ్చరిక దేని ద్వారా జరుగుతుంది?**

1) ఆకాశవాణి
2) ప్రభుత్వ ఛానళ్లు
3) పత్రికా ప్రకటనలు
4) పైవన్నీ

**4. కింది వాటిలో సరైనది?**

1) భూకంపం అకస్మాత్తుగా జరిగే విపత్తు
2) భూకంపాన్ని ముందే ఊహించవచ్చు
3) భూకంపం 25 నిమిషాల పాటు ఉంటుంది
4) భూకంపం రాత్రిపూట సంభవిస్తుంది

5. ఆసియాలో భూపరివేష్టిత దేశం?

1) కజకిస్థాన్ 2) థాయిలాండ్ 3) బర్మా 4) బెలుచీస్థాన్

6. 'సునామి' అనే పదం ఏ భాషాపదం నుంచి వచ్చింది?

1) జపనీస్ 2) గ్రీక్ 3) హిందీ 4) చైనీస్

7. విపత్తు నిర్వహణ భాషలో, **DRABC** అంటే?

1) Danger, Response, Airway, Breathing, Circulation
2) Danger, Reflection, Airway, Bed, Cold
3) Danger, Reference, Airway, Break, Cold
4) Danger, Response, Air, Blood, Certification

8. ప్రపంచ విపత్తులో భూకంపాలు, సునామీలు ఎంత శాతం?

1) 8% 2) 15% 3) 18% 4) 2%

9. భారత భూవైశాల్యంలో ఎంత శాతం భూభాగంలో వరదలు సంభవించడానికి అవకాశం ఉంది?

1) 4% 2) 18% 3) 22% 4) 12%

10. వరదలు, కరువులు, తుఫానుల గురించి తాజా సమాచారాన్ని ఇచ్చే వెబ్‌సైట్ పేరు?

1) www.ndmindia.nic.in 2) www.nih.ernet.in
3) www.cwc.nic.in 4) www.wrmin.nic.in

11. ఓ పెనుతుఫాను కారణంగా 90 మైళ్ల ఒరిస్సా తీర ప్రాంతంలో వేలాది ప్రజలు మరణించారు. ఆ పెను తుఫాను ఏర్పడిన సంవత్సరం?

1) 1997 2) 1998 3) 1999 4) 2000

12. విపత్తు **(Disaster)** ఫలితం?

1) ప్రాణ నష్టం 2) ఆస్తి నష్టం 3) జీవన నష్టం 4) పైవన్నీ

13. 63,40,000 మందిని నిరాశ్రయుల్ని చేసిన పెను తుఫాను ఆంధ్రప్రదేశ్‌లో ఎప్పుడు సంభవించింది?

1) 1989 2) 1990 3) 1991 4) 1992

SAKSHI

14. అమచ్యూర్ రేడియోకి (Amateur Radio) మరో పేరు?
1) సునామీ రేడియో 2) విపత్తు రేడియో 3) పాకిట్ రేడియో 4) హాం రేడియో

15. విపత్తు నిర్వహణలో అంతర్భాగం?
1) పునర్నిర్మాణం పునరావాసం 2) పేదలకు అప్పులు
3) వికలాంగులకు అప్పులు 4) బలహీనవర్గాలకు ఆరోగ్య భూమి

16. కుటుంబ విపత్తు సామాగ్రిలో తప్పనిసరిగా ఉండాల్సింది?
1) ప్రథమ చికిత్స 2) మందులు 3) తాగునీరు 4) పైవన్నీ

17. ప్రకృతి ప్రమాదాల ఫలితంగా ఏర్పడే భూతాపాలు ప్రపంచ విపత్తులో ఎంత శాతం ఉంటాయి?
1) 6% 2) 2% 3) 3% 4) 4%

18. ఆంధ్రప్రదేశ్‌లో గాలివానతో వచ్చిన తుఫాన్ వల్ల 10 వేల మందికి పైగా చనిపోగా, 50 వేలమంది నిరాశ్రయులయ్యారు. ఈ తుఫాను వచ్చిన తేదీ?
1) 15. 11. 1977 2) 15. 11. 1976 3) 15. 11. 1975 4) 15. 11. 1974

19. కింది వాటిలో ప్రకృతి వల్ల ఏర్పడే ప్రమాదం?
1) భూకంపం 2) భూతాపం 3) తుఫాన్ 4) పైవన్నీ

20. భూకంపం దేనికి దారి తీస్తుంది?
1) భూమి కదలికకు 2) భూతాపానికి
3) ఉపరితల పగులు 4) పైవన్నీ

21. 1970లో వచ్చిన తుఫాన్ వల్ల ఏ దేశంలో 50 వేల మంది చనిపోయారు?
1) బంగ్లాదేశ్ 2) ఇండోనేషియా 3) మాల్దీవులు 4) ఫిలిప్పైన్స్

22. సునామీ అలలు వేటివల్ల వస్తాయి?
1) భూకంపాలు 2) అగ్నిపర్వత పగుళ్లు
3) భూగర్భ భూతాపాలు 4) పైవన్నీ

23. అంతర్జాతీయ సునామీ సమాచార కేంద్రం ఉన్న ప్రదేశం?
1) హోనలూలు 2) కొలంబో 3) ఢాకా 4) కన్యాకుమారి

24. ప్రథమ చికిత్స (First Aid) ప్రధాన లక్ష్యం?
1) ప్రాణాన్ని కాపాడటం
2) హానికి గురైన వ్యక్తి పరిస్థితి దిగజారకుండా చేయడం
3) స్వస్థత కలిగించడం
4) పైవన్నీ

25. బీహార్, అస్సాం రాష్ట్రాల్లో వచ్చిన తీవ్రమైన వరదలు భారీ విధ్వంసాన్ని కలిగించాయి. ఆ వరదలు వచ్చిన సంవత్సరం ?
1) 2004 2) 2005 3) 2006 4) 2003

26. ఆగ్నేయ ఇరాన్‌లో సంభవించిన భారీ భూకంపం 30వేల మంది ప్రాణాలను పొట్టన పెట్టుకుంది. మరో 30 వేల మందికి హాని కలిగించింది. ఈ భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 6.6గా నమోదైంది. ఇది ఏ రోజున జరిగింది?
1) 26 – 12 – 2003 2) 26 – 12 – 2002
3) 26 – 12 – 2004 4) 26 – 11 – 2001

27. ప్రమాదకర సంఘటన (Hazard)?
1) భూకంపం కావచ్చు 2) సునామీ కావచ్చు
3) వరద కావచ్చు 4) పైవన్నీ

28. విపత్తు ఫలితం?
1) మానవ నష్టం 2) ఆస్తి నష్టం
3) పశుగణం నష్టం 4) పైవన్నీ

29. ఏ సమయంలో సునామీ ఏర్పడుతుంది?
1) ఉదయం 2) మధ్యాహ్నం
3) సాయంత్రం 4) పై సమయాల్లో అన్నింటిలో

30. భూతాపం జరగడానికి ప్రకృతి అంశం?

1) నిటారు వాలు
2) భూకంప లక్షణం ఉండే సంఘటన
3) నీటిపారుదల సరిగ్గా ఉండకపోవడం
4) పైవన్నీ

31. విపత్తు నిర్వహణ జట్లు దేనిలో శిక్షణ పొందాలి?

1) ప్రథమ చికిత్సలో
2) పరిశుభ్రతలో
3) ఆందోళన, భయం తగ్గించే ప్రక్రియలో
4) పైవన్నీ

32. ప్రపంచ విపత్తుల్లో ఎంత శాతం భూకంపాలు, సునామీలు సంభవించే అవకాశం ఉంది?

1) 6%
2) 7%
3) 8%
4) 9%

33. భారత భూభాగంలో వరదలు సంభవించే అవకాశం ఉన్న భూభాగ శాతం?

1) 10
2) 11
3) 12
4) 13

34. వరద హెచ్చరికలు వేటి ద్వారా ప్రసారమవుతాయి?

1) దూరదర్శన్
2) ఆల్ ఇండియా రేడియో
3) పత్రికా ప్రకటనలు
4) పైవన్నీ

35. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమ సహకారంతో ఏ రాష్ట్ర ప్రభుత్వం 'డిజాస్టర్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం' ప్రారంభించింది?

1) ఒరిస్సా
2) తమిళనాడు
3) గుజరాత్
4) కేరళ

36. కింది వాటిలో 'డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీం'?

1) అవేర్‌నెస్ జనరేషన్ టీం
2) ఫస్ట్ ఎయిడ్ టీం
3) సెర్చ్ అండ్ రెస్క్యూ టీం
4) పైవన్నీ

37. విపత్తు నిర్వహణలో అంతర్భాగాలు/కార్యకలాపాలు?

1) పునర్నిర్మాణం
2) పునర్నివాసం
3) అత్యవసర పరిస్థితి స్పందన
4) పైవన్నీ

38. భూతాపాలు దేనివల్ల సంభవిస్తాయి?

1) వర్షపాత సాంద్రత
2) నిటారు వాలు
3) అడవుల నరికివేత
4) పైవన్నీ